# Lesson Plan / Unit Plan

1. **ఉపాధ్యాయుని పేరు** : కె. సురేష్
2. **బోధిస్తున్న తరగతి** : పదవ తరగతి
3. **పాఠం పేరు** : 10.15 వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు
4. **కావలసిన పీరియడ్ల సంఖ్య** : 12

## I. విషయావగాహన:

- ❖ విద్యార్థులు వలసల గురించి అవి ఎందుకు ప్రారంభమయ్యాయో తెలుసుకుంటారు.
- ❖ బ్రిటన్ వలసల ఏర్పాటులో ఎందుకు ముందు వరుసలో ఉన్నదో గ్రహిస్తారు.
- ❖ జాతీయతా భావం అంటే ఏమిటో, అది ఎలా రూపుదిద్దుకుందో అర్థం చేసుకోవడానికికి 9 వ తరగతి పాఠ్యపుస్తకాన్ని మరొక సారి చదవుతారు.
- ❖ చైనా లో గణతంత్రం ఏర్పాటు గురించి తెలుసుకొంటారు.
- ❖ సన్ యెట్ సెన్ ని ఆధినిక చైనా నిర్మాత అని ఎందుకు అన్నారో కారణాలు తెలుపుతారు.
- ❖ చైనాలోని కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం గురించి తెలుసుకుంటారు.
- ❖ గుయోమిండాంగ్, మావో సన్ యట్ సేన్, హోచిమిన్హ్, అజికివె, కెన్ సారో వివా ల చరిత్రలు తెలుసుకుంటారు.
- ❖ ఎగుమతులు, భూస్వామ్యవాదం రైతాంగం గురించి విద్యార్థులు తెలుసుకుంటారు.
- ❖ భూమిలేని రైతాంగానికీ, భూమిలేని కార్మికునికీ మధ్య తేడాలను తెలుసుకుంటారు.
- ❖ బ్రిటీష్ పాలనలోని భారతదేశ రైతాంగ పరిస్థితిని, వియత్నాం రైతాంగ స్థితికీ పోలికలు తేడాలను గుర్తిస్తారు.
- ❖ భారతదేశంలో బ్రిటీష్ వాళ్ళు అనుసరించిన విధానాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రయత్నిస్తారు.
- ❖ తిరుగుబాటుదారులుగా మహిళలు మారడానికి గల కారణాలను తెలుపగలరు.
- ❖ బియ్యం ధరలు పడిపోవడంలో గ్రామీణ రుణభారం ఎందుకు పెరిగిందో గ్రహిస్తారు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- ○ ఆయా దేశాల సాంప్రదాయ పాలకులు స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉండి ఉంటే ఎటువంటి రాజకీయ వ్యవస్థలు ఏర్పడి ఉండేవని వ్యాఖ్యానిస్తారు.
- ○ సమానత్వం, ప్రజాస్వామ్యం అన్న భావనలు వాళ్ళకు ఎందుకు ముఖ్యం అయ్యాయో విద్యార్థులు వ్యాఖ్యానించగలుగుతారు.
- ○ వియత్నాంలో రైలు మార్గాలను, కాలవలను ఫ్రెంచివాళ్ళు ఎందుకు అభివృద్ధి చేశారో వ్యాఖ్యానించగలరు.
- ○ శ్వేత జాతి బాధ్యత– నాగరికులుగా చేసే బాధ్యత గురించి చదివి అర్థం చేసుకుని దానిలోని ఆంతర్యాన్ని వ్యాఖ్యానిస్తారు.
- ○ స్వతంత్ర వియత్నాం ప్రభుత్వం తీదుకున్న మొదటి చర్యలలో భూమి కౌలు తగ్గించటం ఒకటి. ఈ చర్యలు ఎందుకు చేపట్టినదో చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానిస్తారు.
- ○ భూసంస్కరణలు వియత్నాం సమాజంపై ఎటువంటి ప్రభావాన్ని చూపి ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలలోని వివిధ సామాజిక వర్గాల దృష్ట్యా దీనిపై వ్యాఖ్యానిస్తారు.
- ○ ఏజెంట్ ఆరంజ్ వినియోగం వల్ల జరిగిన దుష్పరిణామాలను వ్యాఖ్యానిస్తారు.

## III. సమాచార నైపుణ్యాలు:

- ❑ భారత దేశంలో అమలు అయిన భూ సంస్కరణలను చైనాలో జరిగిన భూసంస్కరణల గురించి సమాచారాన్ని సేకరిస్తారు.
- ❑ వియత్నాంలోని వలసపాలన అనుభవం గురించిన సమాచారాన్ని సేకరించి విశ్లేషిస్తారు.
- ❑ పౌరులపైన అడవుల మీద నాపాలం ఏజెంట్ ఆరెంజ్ వంటి రసాయనిక ఆయుధాలను అమెరికా ఉపయోగించడం వల్ల జరిగిన నష్టానికి సంభందించిన సమాచారాన్ని సేకరించి, ఇలాంటివి జరగకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తారు.

**IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:**

- యువ చైనీయులు పాత సాంప్రదాయాలను, విదేశీ శక్తులను ఎందుకు వ్యతిరేకించ సాగారో, ఇటువంటిది భారతదేశంలో ఏమైనా జరిగిందా అని విద్యార్థులు ప్రతిస్పందించగలుగుతారు.
- భారతదేశంలోనూ, మరి ఇతర దేశాలలోనూ ఈ కాలంలో ఆవిర్భవించిన ప్రముఖమైన రాజకీయ పార్టీలు వాటి లక్ష్యాలను, వాటి సామాజిక, ఆర్థిక మార్పుల స్వరూపం గురించి విద్యార్థులు తెలుపగలరు.
- దేస అభివృద్ధికి, స్వాతంత్ర్యానికి స్త్రీలు, పురుషులకు సమాన అవకాశాలు వాళ్ళ సమాన భాగస్వామ్యం అవసరమన్న దృక్పథంతో ఏకీభవించాలా అనే విషయం పట్ల విద్యార్థులు తమ ప్రతిస్పందనను తెలుపుతారు.
- స్వతంత్ర్య వియత్నాం ప్రభుత్వం తీసుకున్న మొదటి చర్యలలో భూమి కౌలు తగ్గించటం ఒకటి. ఇది ఎందుకు జరిగిందో తెలుపగలరు.

**<u>V. పట నైపుణ్యాలు:</u>**

- ✓ విద్యార్థులు ప్రపంచ పటంలో హాలండ్, బ్రిటన్, ఆఫ్రికా, ఆసియా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాలను గుర్తిస్తారు.
- ✓ విద్యార్థులు వలస ప్రాంతాలు అనే మానచిత్రంనందలి రంగులను ఆధారంగా చేసుకొని అవి ఏఏ దేశాలకు వలసలో తెలుపగలరు.
- ✓ నైజీరియా, వియత్నాం, చైనా, జపాన్, అమెరికా, రష్యా, భారతదేశం, నైజర్ నది, నైజర్ డెల్టా మొదలగు వాటిని ప్రపంచ పటంలో గుర్తించుము.
- ✓ నైజీరియా పటాన్ని రంగులతో ఉన్న విభజన పటాన్ని అర్థం చేసుకుంటారు.
- ✓ వియత్నాం రాజకీయ పటాన్ని విశ్లేషిస్తారు.

**VI. ప్రశంస సున్నితత్వం:**

- ❖ నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులను ప్రశంసిస్తారు.
- ❖ యుద్ధంలో గెలవటానికి సి.సి.పి. కి భూసంస్కరణలు ఎలా దోహద పడ్డాయో అని దాని లక్ష్యాలను ప్రశంసిస్తారు.
- ❖ నైజీరియా, వియత్నాంలలోని ప్రజల స్వాతంత్ర్య కాంక్షను వారు అనుసరించిన విధానాలను అర్థంచేసుకుంటారు.
- ❖ భూసంస్కరణల అమలును విద్యార్థులు ప్రశంసిస్తారు.
- ❖ రసాయన ఆయుధాల వినియోగాన్ని విద్యార్థులు గట్టిగా వ్యతిరేకిస్తూ ప్రతిస్పందిస్తారు.

| పీ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 | 1914 లో వలస ప్రాలిత ప్రాంతాలు | చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | ఆస్ట్రేలియా ఏ దేశానికి వలసపాలిత ప్రాంతంగా ఉంది? |
| 2 | చైనా : రెండు విభిన్న దశలు – గణతంత్రం ఏర్పాటు | చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | యువ చైనీయులు పాత సాంప్రదాయాలను, విదేశీ శక్తులను ఎందుకు వ్యతిరేకించసాగారు? |
| 3 | చైనా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం | చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | లాంగ్ మార్చ్ ను ఎవరు నిర్వహించారు? |
| 4 | నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు : 1949-1954 | చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | యుద్ధంలో గెలవడానికి సిసిపికి భూసంస్కరణలు ఎలా దోహదపడ్డాయి? |
| 5 | భూసంస్కరణలు | నాటకీకరణ | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | భారతదేశంలో అమలు అయిన భూసంస్కరణలను చైనాలో జరిగిన వాటితో పోల్చండి. |
| 6 | వియత్నాం: ఇద్దరు వలస పాలకులకు వ్యతిరేకం, ఎగుమతులు, భూస్వామ్యవాదం, రైతాంగం | వాదోప వాదాలు, చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, వీడియో ప్రదర్శన | భూమిలేని రైతాంగానికి, భూమిలేని కార్మికునికీ మధ్య తేడా ఏమిటి? |
| 7 | నాగరికులుగా చేసే బాధ్యత, వియత్నాం జాతీయ వాద ఆవిర్భావం | చర్చా పద్ధతి, డిబేట్ | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, వీడియో ప్రదర్శన. | భారతదేశంలో బ్రిటీషువారు అనుసరించిన విధానం ఏమిటి? |
| 8 | తిరుగుబాటు దారులుగా మహిళలు | చర్చా పద్ధతి, నాటకీకరణ | చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు | బియ్యం ధరలు పడిపోవటంతో గ్రామీణ రుణభారం ఎందుకు పెరిగింది? |
| 9 | వియత్నాంలో నూతన గణతంత్ర వ్యవస్థ, యుద్ధంలోకి దిగిన అమెరికా | చర్చా పద్ధతి, అనుకరణ | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, వీడియో ప్రదర్శన | చైనా, వియత్నాం, భారతదేశాలలోని భూ సంస్కరణల తీరును పోల్చండి. |
| 10 | నైజీరియా,: వలస పాలకులకు వ్యతిరేకంగా ఏకం కావటం, బ్రిటీష్ వలస పాలన, ఒక జాతి ఏర్పాటు | చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి, వీడియో ప్రదర్శన | అమెరికా అంతటి బలమైన దేశాన్ని వియత్నాం వంటి చిన్న దేశం ఎలా ఎదిరించగలిగింది? |
| 11 | స్వాతంత్ర్యం, బలహీన ప్రజాస్వామ్యం, చమురు పర్యావరణం, రాజకీయాలు | చర్చా పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | నైజీరియాలో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసారు? |
| 12 | కీలక పదాలు, మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి | చర్చా పద్ధతి, ప్రదర్శన పద్ధతి | మ్యాపులు, గ్లోబు, చిత్రాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, పి.పి.టి. | వెట్టి కార్మికులు అనగానేమి? |

- **టీచర్ నోట్స్:**
- ఇంటర్నెట్ – ఇంటర్మీడియట్ పుస్తకాలు, డిగ్రీ స్థాయి పుస్తకములు – చారిత్రక పుస్తకములు, తెలుగు అకాడమి పుస్తకములు మొదలగునవి.
- లైబ్రరీ, వార్తా పత్రికలు మొదలగు వాటిని రెఫర్ చేయడం.
- వీకిపీడియా, యూట్యూబ్, డైలీ మోషన్ నుంచి వీడియోలను డౌన్ లౌడ్ చేసుకుని విద్యార్థులకు అవగాహన కల్పించడం.
- Slideshare నుంచి పవర్ పాయింట్లను డౌన్ లోడ్ చేసుకుని విద్యార్థులకు చూపి అవగాహన కల్పించడం.
- గురుదేవ.కామ్ – న్యూ నుంచి సోషల్ సబ్జెక్టుకు సంబంధించిన విషయాలను చూపించడం.

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

- ఈపాఠ్యాంశ బోధన ద్వారా విద్యార్థులలో చైనా : రెండు విభిన్న దశలు – గణతంత్రం ఏర్పాటుపై అవగాహన కల్పించగలిగాను.
- చైనా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం – అది భారత దేశంలో ప్రస్తుతం ఏమైనా ప్రభావం ఉందా అనే విషయాలను విద్యార్థులు గ్రహించగలిగారు.
- నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటులో జరిగిన పరిణామాలను విద్యార్థులు విశ్లేషించగలిగారు.
- భూసంస్కరణలు – వాటి పని తీరును విద్యార్థులకు తెలియచెప్పి డిబేట్ నిర్వహించగలిగాను.
- వియత్నాం: ఇద్దరు వలస పాలకులకు వ్యతిరేకం, ఎగుమతులు, భూస్వామ్యవాదం, రైతాంగంల పై చర్చ నిర్వహించడం.



ఉపాధ్యాయుని సంతకం | ప్రధానోపాధ్యాయుని సంతకం | సందర్శకుల సంతకం